అర్హులందరికీ అభయహస్తం

● ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి/ఎలిగేడు/ సుల్తానాబాద్ జనవరి 3: అర్హులందరికీ అభయహస్తం పథకాలు వర్తింపజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. జూలపల్లి మండలం కుమ్మరికుంట, కోనరావుపేట, ఎలిగేడు మండలం శివపల్లి, సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా స్కీంల అమలు కోసమే అర్జీలు తీసుకుంటున్నామని చెప్పారు. కోనరావుపేటలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ గ్రామ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, సర్పంచులు మేచినేని సంతోశ్‌రావు, కూసుకుంట్ల మంగ, దారబోయిన నరసింహం, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, మండల ప్రత్యేకాధికారులు రంగారెడ్డి, మాధవి, తాసిల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఎంపీవో కిరణ్, ఏఈలు అశోక్, సుమలత, సువిశాల, ఏపీవో సదానందం, ఎలిగేడు మండలం శివపల్లిలో సర్పంచ్ దుగ్యాల శ్వేతాసంతోష్‌రావు, డీపీవో చంద్రమౌళి, ఎంపీడీవో, ఎంపీవో శ్రీనివాసమూర్తి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎలిగేడు : అభయహస్తం అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పెద్దపల్లి టౌన్, జనవరి 3: పెద్దపల్లి పట్టణ శివారులోని ఎల్లమ్మ గుండం చెరువు సమీపంలో నిర్మిస్తున్న కట్ట మైసమ్మ ఆలయానికి ఎమ్మెల్యే బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాజయ్య, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్‌రావు, తాడురి పుష్పకళ–శ్రీమన్నారాయణ, నాయకులు సయ్యద్ మస్రత్, గొపగాని సారయ్య గౌడ్, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, పురోహితులు శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

'వాకర్స్' క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ఐటీఐ మైదానంలో బుధవారం వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు. ఇక్కడ వెంకట్‌రెడ్డి, రమేశ్, జగన్, రమణరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ కుమార్ ఉన్నారు.

ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

మంథని రూరల్, జనవరి 3: ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. బుధవారం ఎక్లాస్‌పూర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలతో పాటు రేషన్ కార్డుల కోసం అర్జీలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్హులందరికీ పథకాలు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎక్లాస్‌పూర్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారి కోసం రిడింగ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌కు సూచించారు. ఇందుకు అవసరమైన పుస్తకాలు, సామగ్రి సమకూరుస్తామని చెప్పారు. ఎంపీపీ కొండా శంకర్, సర్పంచ్ సదానందం, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఎంఆర్వో రాజయ్య, ఏంఈఓ లక్ష్మి ఉన్నారు.

నేలపై కూర్చొని..విద్యార్థుల సమస్యలు విని..

మంథనిలో మండల పరిషత్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ నేలపై కూర్చొని విద్యార్థులతో మాట్లాడారు. వారితో అప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉన్నది? సౌకర్యాలు బాగున్నాయా? అంటూ అడిగారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని సాధనకు కఠోర శ్రమ చేయాలని సూచించారు.

వైన్‌షాపు దొంగలు దొరికారు..

● 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

రామగిరి, జనవరి 3: లద్నాపూర్‌లోని వైన్‌షాపులో మంగళవారం అర్ధరాత్రి చోరీ చేసిన దొంగలు దొరికిపోయారు. రామగిరి పోలీసులు 24 గంటల్లోనే కేసును ఛేదించారు. రాత్రి పూట మూసి ఉన్న మద్యం దుకాణంలో చొరబడిన దొంగలు దొరికిపోయారు. దొంగలు వైన్స్‌లో చొరబడి కౌంటర్‌లో ఉన్న నగదు రూ.98వేలు ఎత్తుకెళ్లారు. మద్యం షాపు నిర్వాహకుడు రజనీకాంత్ ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దింపారు. సీసీ పుటేజీలను సేకరించి నిందితులను గుర్తించారు. బుధవారం మంథని వైపునకు వస్తుండగా పోలీసులకు చిక్కారు. కాగా పెద్దపల్లిలో పాన్ షాపు నిర్వహిస్తున్న సయ్యద్ షఫీయొద్దీన్‌తోపాటు మరో మైనర్ ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.98వేల నగదు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై , సిబ్బంది కిరణ్, సదానందంలను మంథని సీఐ సతీష్ అభినందించారు.

డాక్టర్ శరణ్యకు సన్మానం

డా.శరణ్యను సన్మానిస్తున్న మంత్రి సీతక్క

రామగిరి, జనవరి 3: ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్యను రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు. సావిత్రీబాయి పూలె 193వ జయంతి సందర్భంగా ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జయంతి వేడుకల్లో భాగంగా వివిధ సేవా రంగంలో విశిష్ట సేవలందించిన మహిళలను సన్మానించారు. దీనిలో భాగంగా రామగిరి మండలం కల్వచర్లకు చెందిన డా.శరణ్యను మంత్రి సీతక్క చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

మంథని, జనవరి 3: అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడుతుందని మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా మంథని సాంఘిక సంక్షేమ గురుకుల స్కూల్ (బాలురు)లో ఎస్ఐ విద్యార్థులకు సైబర్ నేరాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనవసర సందేశాలకు స్పందించవద్దని, ఆన్‌లైన్ గేమ్‌లు, లోన్‌యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉచితాలు, ఉద్యోగాలు అంటూ వచ్చే మెస్సేజ్‌ల కు స్పందించి డబ్బు పోగొట్టుకున్న ఉదంతాలను సోదహరణంగా వివరించారు. ఫొటోలు మార్పిం గ్ చేసే అవకాశం ఉన్నందున అమ్మాయిలు చాలా జాగ్రత్తగా సోషల్ మీడియాను వినియోగించాలని సూచించారు. ఏదైనా వస్తువు కొన్న సందర్భంలో స్కాన్ చేసేటప్పుడు ఒకటికీ రెండుసార్లు పరిశీలించుకోవాలన్నారు. మోసపోయిన బాధితులు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930, సైబర్ క్రైమ్ వాట్సాప్ నెంబర్ 8712672222 ఫిర్యా దు చేయవచ్చని వివరించారు. ఇందులో ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎస్ఐ రాణి వర్మ, హెడ్ కానిస్టేబుల్ రాజేశం, సిబ్బంది సంతోష్‌కుమార్, మహేందర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 3: రామగుండం పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం ఖనిలోని యూనివర్సిటీ పీజీ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రహీం, మహేందర్, చిరంజీవి, నరేశ్, కోటేశ్ బృందం విద్యార్థులకు సైబర్ నేరాల తీరుతెన్నుల ను వివరించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, అధ్యాపకులు సురేశ్‌కుమార్, డాక్టర్ రవిప్రసాద్, సావిత్రి, రమేశ్‌రెడ్డి, అజయ్‌కుమార్, యాద య్య, అజీజ్ సల్మా సుల్తానా ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 3: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వాహనదారులకు గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ బుధవారం ఐదు రోజుల జైలుశిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇటీవ ల మద్యం తాగి వాహనం నడుపుతున్న మేక కుమారస్వామి, సిరాలపు తిరుపతిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచ గా మేజిస్ట్రేట్ ఐదురోజుల జైలు శిక్ష విధించారని వెల్లడించారు.

పోస్టాఫీసులో ఎస్ఎస్‌వైపై 8.2 శాతం వడ్డీ

● డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు

కోల్‌సిటీ, జనవరి 3: తపాల శాఖ మరోసారి వడ్డీ రేట్లను పెంచిందని గోదావరిఖని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథరెడ్డి తెలిపారు. జనవరి నుంచి మార్చి 31 వరకు ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. సేవింగ్స్ డిపాజిట్‌పై 4.0 శాతం, ఏడాది టైమ్ డిపాజిట్‌పై 6.9, రెండేళ్ల డిపాజిట్లకు 7.0, మూడేండ్లకు 7.1, ఐదేళ్ల డిపాజిట్ 7.5, ఐదేళ్ల రికవరింగ్ డిపాజిట్ 6.7, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీంకు 8.2, నెలవారీ ఆదాయ ఖాతా పథకం 7.4, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ 7.7, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకం 7.1, సుకన్య సమృద్ధి ఖాతా పథకం 8.2 శాతం పెంచిందన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి3: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో మాధవి ఆకాంక్షించారు. మండలంలోని తారుపల్లి హైస్కూల్‌ను డీఈవో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వతరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెంపుపై దృష్టిపెట్టాలని సూచించారు. ఇక్కడ ఎంఈవో రాజయ్య, హెచ్ఎం శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పైడిపెల్లి చంద్రమోహన్, తదితరులు ఉన్నారు.

మండప నిర్మాణానికి భూమిపూజ

జ్యోతినగర్, జనవరి 3: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని హరి హర ఆలయంలో అయ్యప్పస్వామి ఆలయ మండప నిర్మాణానికి బుధవారం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండు భూమిపూజ చేశారు. అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు అతుల్ కుమార్ దేశాయ్, వేముల అనిల్‌కుమార్, సింగరాయ్, రవీంద్ర పటేల్, కార్పొరేటర్ కొలిపాక సుజాత, కాళేశ్వర ఆలయ డైరెక్టర్ ఆరెల్లి సత్యనారాయణగౌడ్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ్యుడు జనగామ తిరుపతి, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ ప్రధానకార్యదర్శి బండారి కనకయ్య, హరిహర ఆలయ అర్చకులు అర్చకులు రాంపెల్లి వామన్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, రాజు, రాము, రామాచారి, కమిటీ సభ్యులు సంపత్‌రావు, గిరి, శ్రీనివాస్ ఉన్నారు.

కిడ్నీనొప్పి భరించలేక బలవన్మరణం

కాల్వశ్రీరాంపూర్, జనవరి3: కిడ్నీనొప్పి భరించలేని యువకుడు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లికి చెందినకన్నూరి విజయ్–లలిత దంపతుల కుమారుడు రామకృష్ణ(22) కొంతకాలంగా కిడ్నీ నొప్పితో బాధపడుతున్నాడు. పలు దవాఖానలు తిరిగినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మెదట సుల్తానాబాద్ దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం మరణించాడు. మృతుడి తండ్రి విజయ్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సింగరేణి సీఎండీకి శుభాకాంక్షలు

సీఎండీకి శుభాకాంక్షలు తెలిపుతున్న ఐఎన్టీయూసీ నాయకులు

గోదావరిఖని, జనవరి 3: సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన బలరాంను ఐఎన్టీయూసీ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, ఉద్యోగుల రక్షణ, సంక్షేమంపై దృష్టిపెట్టాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సంఘటిత, అసంఘటిత కార్మికుల సంఘం అధ్యక్షుడు వడ్డెపల్లి దాసు, మత్తుల పోచయ్య, సురేశ్ ఉన్నారు.

జ్యోతినగర్, జనవరి 3: సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బలరాంను రామగుండం ఎన్టీపీసీ అధికారుల సంఘం ప్రధానకార్యదర్శి సోమ్లా భూక్యా బుధవారం హైదరాబాద్‌లో కలిశారు.

రామగుండం సీపీని కలిసిన ఆర్జీ-1 జీఎం

సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జీఎం

గోదావరిఖని, జనవరి 3: సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ రామగుండం సీపీ రేమా రాజేశ్వరిని కలిశారు. ఈ సందరభంగా పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేటర్లతో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

రామగుండం మేయర్‌పై అవిశ్వాసానికి బ్రేక్

● కార్పొరేటర్లతో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి భేటీ
● అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశాలు

కోల్‌సిటీ, జనవరి 3: రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావుపై ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానానికి బ్రేక్‌పడ్డది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు వీరిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించారు. అయితే రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ బుధవారం కార్పొరేటర్లతో భేటీ అయ్యారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని సూచించారు. బీఆర్ఎస్ క్రమశిక్షణ గల పార్టీ అని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరారు. బల్దియా పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కార్పొరేటర్లు కార్యాచరణతో ముందడుగు వేయాలని నిర్దేశించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందని పక్షంలో ఉద్యమానికి సిద్ధంకావాలన్నారు. కోరుకంటితో భేటీ అనంతరం అవిశ్వాస తీర్మానాన్ని వెనక్కి తీసుకుంటామని కార్పొరేటర్లు వెల్లడించారు. దీంతో కొంతకాలంగా మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెడతారనే ఊహగానాలకు తెరపడింది.

సావిత్రీబాయి జీవితం స్ఫూర్తిదాయకం

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, జనవరి3: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కొనియాడారు. బుధవారం ఆమె 193వ జయంతి సందర్భంగా మంథనిలోని పూలే కాలనీలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. అనంతరం సావిత్రీబాయి జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను కాలనీ మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఇక్కడ మహనీయుల విగ్రహాల కమి టీ కన్వీనర్ తగరం శంకర్‌లాల్, కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, సమ్మయ్య, నాగేంద్ర శంకర్, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు శంకర్ గౌడ్, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్ యాదవ్, పుట్టపాక సర్పంచ్ రోడ్డ మమతా శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోదావరిఖని, జనవరి 3: సింగరేణి ఆర్జీ–2వ గనిపై ఆర్జీ–1 బీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రోజు మోహన్ ఆధ్వర్యం లో సావిత్రీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. గని ఇంజినీర్ మల్లేశం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ నేత బండోజు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్వేయర్ దామోదర్ నేతలు రంగు శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, సిరిపురం నర్సయ్య, వెంకటస్వామి, సతీశ్, లింగమూర్తి, నరేందర్, రవీందర్, వెంకటరెడ్డి, సురేశ్, నరేందర్, విక్రమ్, కోటేశ్వర్, అహ్మద్, అరుణ, నాగలక్ష్మి, కల్పన, సింధు ఉన్నారు.

కోల్‌సిటీ, జనవరి 3: సావిత్రిబాయి జయంతిని ఖనిలో ఘనంగా నిర్వహించారు. స్నేహసాహితీ గ్రంథాలయంలో కవి, రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోగుల శేఖర్, పోచయ్య, శంకర్, లక్ష్మీనర్సయ్య, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరి, జనవరి 3: మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్‌ఫోర్టు హైస్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ లో సావిత్రీబాయి పూలె చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సి పాల్ బర్లశ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, జనవరి 3: సావిత్రీబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శప్రాయమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లెల ప్రశాంత్ కొనియాడారు. బుధవారం అమర్‌నగర్‌లోని పూలే విగ్రహం వద్ద ఘనంగా జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఇక్కడ మోదుంపల్లి శ్రావణ్, జి. జ్యోతి, ప్రతిమ, రవళి, దీవెన, అనూష, పావని, కావ్య, బీఎస్పీ నాయకులు చంద్రశేఖర్, పూరెల్ల స్వప్నగౌడ్, బింకూరి దుర్గయ్య ఉన్నారు.


ఎన్టీపీసీలో పూలే చిత్రపటానికి నివాళర్పిస్తున్న నాయకులు

ముత్తారం, జనవరి 3: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అధ్యాపకులు, సిబ్బంది సావిత్రీబాయి చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ లయఖ్ అలీ, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేశం, జీఎల్ఎన్‌రావు, లింగమూర్తి, రుక్మ, జయ, బన్సీ ఉన్నారు.

ధర్మారం,జనవరి3: ధర్మారం అంబేద్కర్ విగ్రహంవద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్దన్, కాంపెల్లి రాజేశం, కరాటే వేణు మాధవ్, జంగ మహేందర్, ఓరేం చిరంజీవి, శ్రీనివాస్, ఎల్లాల మనోహర్‌రెడ్డి, దేవి కిషోర్, బెక్కం జనార్దన్, గాజుల లక్ష్మణ్, లక్ష్మీరాజం ఉన్నారు.

జ్యోతినగర్/ ఫర్టిలైజర్‌సిటీ జనవరి 3: కాంగ్రెస్ బీసీ సెల్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు కంది ఆంజనేయులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసీఫ్ పా షా, నేతలు మచ్చ కుర్తి రమేశ్, భరత్‌గౌడ్, మామిడాల రాజేశ్, మెరుగు తిరుపతి, చారి, ఉప్పులేటి సురేశ్, అశోక్, రామ్‌లక్ష్మణ్, నందు, భగవాన్ దాస్, రషీద్, అబ్దుల్లా ఉన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆఫీసులో పూలే చిత్రపటానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, కోశాధికారి ఉమర్, సభ్యులు గోసిక ప్రకాశ్, కార్యదర్శి ప్రదీప్, సభ్యులు నివాళులర్పించారు.

ప్రజాపాలనకు అర్జీల వెల్లువ

ఎలిగేడు, జనవరి 3: ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలనకు అర్జీలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఎలిగేడు మండలం బురహన్‌మి యాపేటలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ జీ శ్యాంప్రసాద్‌లాల్ పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే ఆన్‌లైన్ చేయాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల కోసం వచ్చే అర్జీలను కూడా ప్రత్యేక కౌంటర్‌లో తీసుకోవాలన్నారు.

రామగుండంలో 32వేల దరఖాస్తులు

కోల్‌సిటీ, జనవరి 3: ప్రజా పాలన వార్డు సభల్లో బుధవారం నాటికి 32వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. 33, 34, 35, 36 ,37, 39 డివిజన్లలో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ హాజరై అర్జీలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆకస్మికంగా సందర్శించి అర్జీల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. కాగా, బుధవారం 7300 దరఖాస్తులు వచ్చాయి. డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

మంథని జనవరి 3: మంథని పట్టణం 5వ వార్డుకు సంబంధించి కూచిర్‌జ్‌పల్లి ప్రాథమిక పాఠశాల, 12 వార్డుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 811 అర్జీలు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి తెలిపారు. ఇక్కడ సీడీపీవో పద్మశ్రీ, ఏఈ రాజమల్లయ్య ఉన్నారు.

రామగిరి, జనవరి 3 : మండలంలోని కల్వచర్ల , లద్నాపూర్ గ్రామాలలో బుధవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో ఇనుముల రమేష్, తాసీల్దార్ రాంచందర్, ఎంపీవో కాటం భాస్కర్‌లు హాజరై గ్రామ సభలను ప్రారంభించి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ వెంకటరమణా రెడ్డి, బడికెల విజయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 03: మండలంలోని కేశన్‌పల్లిలో 873, లక్కారంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో 716 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్, సర్పంచ్‌లు నూనె కుమార్, అత్తే లలిత చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

ధర్మారం,జనవరి3 : బొమ్మారెడ్డిపల్లి, దొంగతుర్తి,లంబాడి తండా గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభల్లో1,893 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. ఈ కార్యక్రమంలో లో తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేశ్, ఏవో పూర్ణిమ తదితరులు ఉన్నారు.

ఎలిగేడు : ప్రజాపాలనలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్

జ్యోతినగర్, జనవరి 3: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి కొత్తసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కరోనా జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, జనవరి 3 : సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సింగరేణి డీవైసీఎంఓ డా.కిరణ్ రాజ్ కరోనా నివారణ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జీడీకే–11వ గనిపై బుధవారం కరోనా వైరస్ మళ్లీ వ్యాపిస్తున్న సందర్భంగా కార్మికులకు పలు జాగ్రత్తలను సూచించారు. మాస్కులు, భౌతిక దూరం పాటించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మల్లేశం, ఎం. మల్లేశ్, డీ.రాకేష్, ఉన్నారు.

మీల్స్ ఆన్ వీల్స్

కోల్‌సిటీ, జనవరి 3: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో బుధవారం మీల్స్ ఆన్ వీల్స్ నిర్వహించారు. ఖని బస్టాండ్ వద్ద 200 మందికి అన్నదానం చేశామని క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తెలిపారు. క్లబ్ సెక్రెటరీ కళావతి, రామస్వామి, రంగమ